క్లుప్తంగా

హాస్టళ్లలో అడ్మిషన్లపై సమీక్ష



బోధన్: ఈవిద్యాసంవత్సరానికిగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల అడ్మిషన్లకు సంబంధించిన అంశంపై సోమవారం తన చాంబర్‌లో సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్, ఎడపల్లి, నవీపేట, రెంజల్ మండలాల ఎంపీడీవోలు, ఎంఈవోలు, హాస్టళ్ల వార్డెన్‌లు హాజరయ్యారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియను పాదర్శకంగా పూర్తి చే యాలని సబ్ కలెక్టర్ సూచించారు. వసతి గృహాల విద్యార్థుల భద్రతపైశ్రద్ధ వహించాలని తెలిపారు.తమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను వార్డెన్‌లు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో సోమవారం బేల్దారి నవీన్‌కు రూ. 17500, గూండ్లకిషన్‌కు రూ. 17వేలు, చాకలి జలంకు రూ. 44 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. శోభన్‌రెడ్డి, మోహన్, ఎల్క శ్రీనివాస్, భూమేశ్వర్‌రెడ్డి, లింబాద్రి, తెడ్డు భూమేశ్వర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11, 12,13, 30,31 ,32,33 వార్డుల్లో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ నిర్మాణాలను కమిటీ సభ్యులతో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోలా వెంకటేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 5లక్షలతో సొంత ఇళ్లు నిర్మించుకోటానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజురు చేస్తుందన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో 618 మందికి ఇళ్లు మంజూరు కాగా, అందులో సుమారు 50% కి పైగా లబ్ధిదారులు ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నాని పేర్కొన్నారు. నాయకులు తాటి హన్మాండ్లు, లోక రాజేశ్వర్, పులి గంగాధర్, మీసాల రవి, బట్టు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈత మొక్కలు నాటిన గీత కార్మికులు

వేల్పూర్: మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఈత వనం కోసం గీతకార్మికులు సోమవారం ఈజీఎస్ తరపున అందజేసిన ఈత మొక్కలను వారి సొసైటీ స్థలంలో నాటారు. అర ఎకరం స్థలంలో సుమారు 870 ఈత మొక్కలు నాటారు. వీటిని పెంపుదల చేసుకొని ఉపాధి పొందుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు పోశగౌడ్, వెంకాగౌడ్, శ్రీనివాస్, ముత్తెన్న,రాజేశ్వర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

బాల్కొండ: ప్రతి పాఠశాలలో ప్రభుత్వం గ్రంథాలయం ఏర్పాటు చేయాలని డీఆర్పీ బొయడ నర్సయ్య అన్నారు. సోమవారం ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్ బోధనలో గ్రంథాలయ పఠనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లైబ్రరీ కార్నర్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎంఈవో జక్కుల రవికుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం గంగారాం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మాక్లూర్: కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు వర్తింపజేయాలని డిమాండ్‌తో ఈ నెల 31న తలపెట్టిన చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ అన్నారు. ఈమేరకు సోమవారం స్థానిక కేజీబీవీలో సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తగా ఉన్న కేజీబీవీల్లో పనిచేసే నాన్‌టీచింగ్ వర్కర్లు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాన్‌టీచింగ్ వర్కర్లు మోతి, రమా, శారద, సువర్ణ, విజయమ్మ, అండాలు, చంద్రకళ, విమల, నిర్మల, రజిత పాల్గొన్నారు.

దుండగులపై చర్యలు తీసుకోవాలి

బోధన్: ఎడపల్లి మండలం పోచారం గ్రామ శివారులో రెండు రోజుల క్రితం నాగదేవత పుట్ట, పోచమ్మ గుడిని గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈఘటనపై సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తహసీల్దార్ దత్తాద్రికి వినతి పత్రం అందించారు.ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పోచమ్మ గుడి పున: నిర్మాణం చేయాలని కోరారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు అంజనీకుమార్,కే.లక్ష్మణ్,గ్రామస్తులు రవికుమార్, శంకర్, కొమురయ్య, నవీన్, విజయ్ చందర్,అనిల్‌కుమార్ తదితరులున్నారు.

అడుగుకో గుంత

- కృష్ణనగర్‌లో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- గుంతలను పూడ్చాలని వినతి

మాక్లూర్: మండలంలోని కృష్ణనగర్ గ్రామం వద్ద బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కొందరు వాహనదారులు గుంతలతో ఉన్న రోడ్డు వద్ద అదుపుతప్పి కింద పడి గాయపడ్డారు. నిజామాబాద్ వయా మాణిక్‌భండార్ చౌరస్తా బోర్గాం(కె) నుంచి బొంకన్‌పల్లి ద్వారా నందిపేట వెళ్లే ఈ రహదారిపై నిత్యం అనేక వాహనాల రాకపోకలు ఉంటాయి. కళాశాలల పిల్లలు, స్కూలుకు వెళ్లే విద్యార్థులకు నడిచే ఆర్టీసీబస్సు తప్ప మరో బస్సు సౌకర్యం లేదు. ఆటోల్లో ప్రయాణిస్తారు. గుంతలమయైన రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కృష్ణనగర్ వద్ద గుంతలతో ఉన్న బీటీ రోడ్డు

> **బీటీ రోడ్డుకు త్వరగా ప్యాచ్ వర్క్ చేయించాలి**
>
> కృష్ణనగర్‌వద్ద సుమారు 1000 మీటర్ల పొడవు రోడ్డులో వంద గుంతలున్నాయి. గుంతలకు సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు కనీసం ప్యాచ్ వర్కు చేయించాలి. కొద్దిపాటిదూరంలో గుంతలతో ఉన్న రోడ్డును దాటి వెళ్లాలంటే అరగంటకు పైగా సమయం పడుతుంది. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలి.
>
> – ప్రమోద్, వాహనదారుడు, బొంకన్‌పల్లి

గుంతలమయంగా వెల్కటూర్ తండా రోడ్డు

బాల్కొండ : మెండోరా మండలం వెల్కటూర్ గ్రామ శివారులోని తండా రోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారి 44 నల్లూర్ చౌరస్తా నుంచి పెద్ద వాగు రోడ్డు నుంచి చివరి తండా, నడిమి తండా, మొదటి తండాల మీదుగా వెల్కటూర్ గ్రామం వరకు తారు రోడ్డును నిర్మించారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టక పోవడంతో గుంతలమయంగా మారింది. రోడ్డు మరమ్మతుల కోసం పాలకులు వెంటనే నిధులు మంజూరు చేయాలని తండా



వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు సంభవించక ముందే మరమ్మతులు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

పంటల పరిశీలన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో వరి, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారి హరికృష్ణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో ఆశించిన కత్తెర పురుగు నివారణకు 0.4 మి. లీ ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.4 మి.లీ క్లోరాంత్రానిలిప్రోల్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే వరి పొలంలో 18 నుంచి 20 రోజుల వరకు కాండం తొలిచే పురుగు ఆశిస్తే 8 కిలోల ఇసుకలో 10 కిలోల కార్బోఫురాన్ 3జీ గుళికలు లేదా 10 కిలోల కార్టప్



మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఏవో హరికృష్ణ

హైడ్రో క్లోరైడ్ 4 జీ గుళికలను కలిపి చల్లుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో నిషికాంత్, రైతులు గంగారం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో కార్డెన్ సెర్చ్



కమ్మర్‌పల్లి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం రాత్రి కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్(కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు చూపని కారణంగా 68 ద్విచక్రవాహనాలు, మూడు ఆటోలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్‌ఐ అనిల్ రెడ్డి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

బాల్కొండ : గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్మూర్ డివిజన్ పంచాయతీ అధికారి శివకృష్ణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. అనంతరం మండలంలోని బస్సాపూర్ గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి



బాల్కొండలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శివకృష్ణ

మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట ఎంపీవో గంగామోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన బోర్డులు రోడ్లపై ఉంచొద్దు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని వ్యాపారస్తులు తమ వ్యాపార ప్రకటన బోర్డులను రోడ్లపై ఏర్పాటు చేయొద్దని ట్రాఫిక్ ఎస్సై రఘుపతి అన్నారు. సోమవారం పట్టణంలోని ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారానికి సంబంధించిన వస్తువులు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి ఉంచుతున్నారని అలా చేయకూడదని సూచించారు. ఆర్మూర్‌ను జీరో ట్రాఫిక్‌గా మార్చుటకు ప్రజలు సహకారం అవసరమన్నారు. ట్రాఫిక్ సమస్యతో అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతుందన్నారు.

ఆటోనగర్ సమస్యలు పరిష్కరించండి

బోధన్‌టౌన్ : బోధన్ మున్సిపాలిటీలోని 1వ వార్డు ఆటోనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఈమేరకు సోమవారం సబ్‌కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. ఆటోనగర్ కాలనీలో రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని, రోడ్లపై మురుగు నీరు నిలిచి దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని వాటర్ ట్యాంక్ శుభ్రం చేయాలని పలుమార్లు బల్దియా అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కాలనీలో ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ తాగునీటి ట్యాంక్‌ను తక్షణమే శుభ్రం చేయిస్తామని, పారిశుద్ధ్య పనులు నిర్వహి



వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

స్తామని, కాలనీలో కచ్చా డ్రైన్‌లు ఏర్పాటు చేసేలా కమిషనర్‌ను ఆదేశిస్తానని కాలనీవాసులకు వివరించారు. పాఠశాల అంశం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాన్నారు. సీఐటీయూ ప్రతినిధి శంకర్‌గౌడ్, బీఎస్‌పీ ప్రతినిధి పాండు, కాలనీవాసులు ఉన్నారు.

పాఠశాలలో కోతుల బెడద



బాల్కొండ: బాల్కొండలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. కోతులు తరగతి గదుల్లోకి కూడ చొరబడి పుస్తకాలను, సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. అధికారుల స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

సంక్షిప్తం

ఆర్మూర్ గురుకుల డిగ్రీ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాని ప్రిన్సిపాల్ ఎస్. చంద్రిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంఎస్‌సీ ఎస్, బీజెడ్సీ, ఎంజెడ్సీ, బీఏ హెచ్‌ఈపీ, బీకాం బీఎ, బీకాం సీఏ, గ్రూపులలోని ఎస్సీ విద్యార్థులకు సీట్లు ఉన్నాయని స్పాట్ అడ్మిషన్ కింద వాటిని ఆగస్టు 31వ తేదీ లోపు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలు తీసుకువచ్చి కళాశాలలో స్పాట్ అడ్మిషన్ పొంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: ముప్కాల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్ గా పని చేయుటకు మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారిణి వినోద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. వయస్సు 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. వేతనం రూ.9750 ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 29, 30, 31 తేదీల్లో పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మోడల్ కాలేజీలో అధ్యాపక పోస్టుకు..

రుద్రూర్: మండలంలోని అంబం (ఆర్)శివారులో గల మోడల్ స్కూల్ / కళాశాల ఆంగ్ల మాధ్యమంలో జంతు శాస్త్రం బోధించడానికి అధ్యాపకుడు అవసరమని ప్రిన్సిపాల్ చెన్నప్ప తెలిపారు. ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు గురువారం విద్యార్హత సర్టిఫికెట్లతో డెమో క్లాస్‌కు హాజరు కావాలని ఆయన కోరారు.

సర్వీసు బుక్‌ల నవీకరణ

వేల్పూర్: వేల్పూర్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్సు పరిధిలోని ఉపాధ్యాయుల సర్వీసు బుక్‌లను మండల పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎంఈవో రేణుక చేత అప్డేట్ చేయించారు. వాటిని స్కూల్ కాంప్లెక్సు హెచ్‌ఎం రాజన్న చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. దేవానందం, సి.వి.నర్సింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి దత్తప్రసాద్, మండల కార్యదర్శులు అంజలి, రాకేశ్‌కుమార్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు

బోధన్: పట్టణంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సోమవారం ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధర్మేందర్, శ్రీకాంత్ మాట్లాడుతూ 2023 జూలై నుంచి అమలు చేయాల్సిన పీఆర్‌సీని ఇప్పటి వరకు ప్రభుత్వం అమలు చేయక పోవడం శోచనీయమని పేర్కొన్నారు. బోధన్ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు సలీం, కిషోర్, రాష్ట్ర కార్యదర్శి బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని 9వ, 22వ వార్డులలో ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణపై మున్సిపల్ అధికారులు సోమవారం అవగాహన కల్పించారు. కోటార్మూర్‌లోని ఎరువుల కేంద్రాన్ని, పొడి వ్యర్థ వనరుల సేకరణ కేంద్రాన్ని అధికారులు సందర్శించారు. ఇన్‌చార్జి శానిటరి ఎస్సై సురేష్, పర్యవరణ ఇంజినీర్ పూర్ణమౌళి, వార్డు అధికారులు, శానిటరి జవాన్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

అధ్యాపకుడిని సస్పెండ్ చేయాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కోఎడ్ పాఠశాలలో గత శుక్రవారం రోజు ఓ విద్యార్థిని కళాశాల అధ్యాపకుడు చితకబాదాడు. కాగా సోమవారం విషయం తెలుసుకున్న పీడీఎస్‌యూ విద్యార్థిసంఘం నాయకులు జిల్లా ఉపాధ్యాక్షుడు అనిల్‌కుమార్, ఏరియా అధ్యక్షుడు నిఖిల్ కళాశాలకు వెళ్లి విద్యార్థికి ఎందుకు కొట్టారని అధ్యాపకులను ప్రశ్నించగా విద్యార్థి సంఘం నాయకులతో నిర్లక్ష్యంగా మాట్లాడారని తెలిపారు. దీంతో ఫోన్‌లో డీఐఈవోకు ఫిర్యాదు చేసి విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

బాలుడి అదృశ్యం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా నుంచి శివప్రసాద్(3) అదృశ్యమైనట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఈ నెల 15న పుట్ట గంగాలక్ష్మి జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాక గ్రామంలోని తన అక్క ఇంటికి వెళ్తుండగా రాత్రి కావడంతో మామిడిపల్లి చౌరస్తా వద్ద గల విగ్రహాల పక్కన నిద్రపోయింది. ఉదయం లేచేసరికి బాలుడు లేకపోవడంతో చుట్టు పక్కల గాలించింది. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. లక్ష్మి భర్త కొన్ని రోజుల క్రితం మరణించగా, ఆమె గ్రామాల్లో పాత సామన్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. ఆమెకు ఒక పాప కూడా ఉంది. బాలుడి ఆచూకీ తెలిస్తే 8712659858, 8712659752, నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

కొత్తపల్లిలో ఒకరు..

మాక్లూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన సందీప్(24) అదృశ్యమైనట్లు ఎస్సై రాజశేఖర్ సోమవారం తెలిపారు. ఈ నెల 26న ఇంటి నుంచి వెళ్లిన సందీప్ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువుల వద్ద వెతికారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు బీజేపీ కార్యాలయం ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్‌లో మంగళవారం బీజేపీ మండల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ బాల్కొండ నియోజక వర్గ ఇన్‌చార్జి ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి వస్తున్నారని, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్

రుద్రూర్: నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారంలో సోమవారం సాయంత్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సీజ్ చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ సీజ్ చేసిన వాహనాలకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు తీసుకువస్తే వాహనాలను విడుదల చేస్తామన్నారు. ప్రజలందరు పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా కన్పించినా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోధన్ సీఐలు విజయ్ బాబు, వెంకటనారాయణ,



మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్

రుద్రూర్ సీఐ కృష్ణ, కోటగిరి, రుద్రూర్, వర్ని ఎస్సైలు సునీల్, సాయన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం స్థానిక పోలీస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో వినోద, హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

వినాయక చవితికి డీజేల అనుమతి లేదు

ఆర్మూర్‌టౌన్: వినాయక ప్రతిష్ఠాపనకు అలాగే నిమజ్జనం డీజేల అనుమతి లేదని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం జిల్లా సీపీ ఆదేశాల మేరకు ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని డీజే యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా డీజే ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, డీజేను సైతం సీజ్ చేయడం జరుగుతుందన్నారు. నిర్వాహకులు ఎవరు కూడా ముందస్తు అడ్వాన్సుగా డబ్బులు తీసుకొని ఇబ్బందులు పడొద్దన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి డీజేలు రాకుండా చెక్ పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత

బోధన్‌టౌన్ : బోధన్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్లను రికవరి చేసి యజమానులకు అందించామని పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేశామని పేర్కొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు



పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు



రుద్రూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో శ్రావణ సోమవారం మొదటి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు భక్తులు రామాలయం, అయ్యప్ప ఆలయం, దుర్గామాత, హనుమాన్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేపట్టారు. అనంతరం నందీశ్వర మహరాజ్ సమక్షంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదలతో పాటు అన్నా ప్రసాదం స్వీకరించారు. సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, కొంత మంజుల, చరణ్‌రెడ్డి, జిమ్మిరవి, సిద్దుల గుట్ట సేవ సమితి పాల్గొన్నారు.

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, గైని గుట్ట స్వయం భూ బసవేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం , స్వయం భూ బసవేశ్వర ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బోధన్: పట్టణ కేంద్రంలోని ఏకచక్రేశ్వరాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులు



బోధన్ ఏకచక్రేశ్వరాలయంలో..

ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో శివలింగానికి మహాలఘున్యాస రుద్రాభిషేకం,బిల్వర్చన పూజలు చేశారు.ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్, మాట్లాడుతూ దేవాదాయ ధర్మదాయ శాఖ మార్గదర్శకాలనుసారంగా శ్రావణ మాస ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయని తెలిపారు.

నాగుల పంచమికి ఆలయాలు ముస్తాబు..

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం నిర్వహించే నాగుల పంచమి ఉత్సవాలకు ఆలయాలను వీడీసీల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. ఆలయాలను విద్యుత్ లైట్లతో అలంకరించారు. నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్మికుల వేతన సవరణకు దశలవారీగా ఆందోళన

బోధన్: కార్మికుల కనీస వేతన సవరణ కోసం తమ యూనియన్ నేతృత్వంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందని టీయూసీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.మల్లేశ్ అన్నారు.ఈ నెల 31న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి అక్కయ్య,పట్టణ ప్రతినిధులు జ్ఞానేశ్వర్, నారాయణ, సురేష్,మహేష్,దత్తు,రవి తదితరులు పాల్గొన్నారు.

తట్టికోట పాఠశాలలో వనమహోత్సవం

బోధన్: పట్టణ కేంద్రంలోని తట్టికోట కాలనీలో ఒకే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ రకాల 125 మొక్కలు నాటారు. భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఉపాధ్యాయులు అన్నారు. జీహెచ్‌ఎస్, పీఎస్ హెచ్‌ఎంలు కిషోర్, లలిత, ఉపాధ్యాయులు సురేష్,బస్వరాజ్, చంద్రకళ, సంతోషికుమారి, గాయత్రి, రాజు,మున్సిపల్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

